క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

గుడ్లూరు(కందుకూరు): మండలంలోని దారకానిపాడులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొంటారని, అన్ని శాఖల అధికారులు సరైన సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు బింగినపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారని బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మర్రిపూడి: మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ ఉద్యోగాలకు ఈ నెల 30 తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్‌కే ఖాశింపీరా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పన్నూరు(ఎస్టీ జనరల్)-1, తంగెళ్ల(బీసీ జనరల్-1, ఓసీ జనరల్-1), కెల్లంపల్లి(బీసీ మహిళ-1, ఓసీ మహిళ-1), మర్రిపూడి(ఎస్సీ జనరల్)-1, గుండ్లసముద్రం(బీసీ జనరల్)-1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. 2023 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్ల నుండి 35 ఏళ్లలోపు వయసున్నవారు అర్హులని స్పష్టం చేశారు.

ఏపీఓగా వాక్యావతి

సీఎస్‌పురం(పీసీపల్లి): ఏపీఓగా టి. వాక్యావతి నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీఓ సుబ్బారావు పీసీపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఒంగోలు డ్వామా కార్యాలయంలో ఏపీఓగా పనిచేస్తున్న వ్యాక్యావతి బదిలీపై సీఎస్‌పురం వచ్చారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్ భారతీ నారాయణ

సీఎస్‌పురం(పీసీపల్లి): ఈబీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణాలలోని పేదలను ఆదుకుంటున్న సీఎం జగన్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని అయ్యలూరివారిపల్లి సర్పంచ్ భారతీ నారాయణ అన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడు నిర్మాణంలో ఉన్న మహారుద్రపీఠంలో మే నెలలో నిర్వహించే భారీ అన్నదాన కార్యక్రమానికి దాతలు విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం దంపతులు విరాళం అందజేసినట్లు ఆలయ వ్యవస్థాపకులు పలుకూరి సుబ్బారావు తెలిపారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు



చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు

ఉలవపాడు: స్థానిక వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. సాక్షిలో ఇటీవల బ్రహ్మోత్సవాలపై నీలినీడలు వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సెలవులో ఉన్న ఈఓ ఆధ్వర్యంలో కిందిస్థాయి సిబ్బంది కలసి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో బుధవారం చలువ పందిళ్లు వేయడం ప్రారంభించారు. పూర్తి స్థాయిలో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

పత్తిలో మెగ్నీషియం లోపాన్ని నివారించండి

లింగసముద్రం: పత్తిలో మెగ్నీషియం లోపం ఉన్నందున మెగ్నీషియం సల్ఫేట్‌ను పంటపై పిచికారీ చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు ముత్యాల శేషగిరిరావు అన్నారు. మండలంలోని పెంట్రాల రైతుభరోసా కేంద్రం పరిధిలో వేసిన పత్తి పంటను ఏఓ అబ్రహాంలింకన్‌తో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంట కాయ పరిపక్వ దశలో ఉన్నందున ఆకులపై మెగ్నీషియం లోప లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. వీఏఏ రేణుక, రైతులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ శేషగిరిరావు

విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



కొండపిలో విద్యార్థులకు చెక్కు అందిస్తున్న జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి

- పేద విద్యార్థుల భవిష్యత్‌కు బాట వేస్తున్న సీఎంకు సెల్యూట్ చేద్దాం
- భావితరాలకిచ్చే ఆస్తి విద్య ఒక్కటే
- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్
- వసతి దీవెన కింద నియోజకవర్గంలో రూ.6.12 కోట్లు ఖాతాల్లో జమ

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వసతి దీవెన చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక ఎంఎస్ఎం(జీసీఅండ్ వైపీఎస్) డిగ్రీ కళాశాలలో ఏఎస్‌డబ్ల్యూ ఈ రాజేశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ఒక్కటే భావితరాలకు మనమిచ్చే పెద్ద ఆస్తి అని భావించి వసతి దీవెన, విద్యా దీవెన, అమ్మ ఒడి వంటి అనేక పథకాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని వెల్లడించారు. ఆస్తిని ఎవరైనా దోచుకుంటారేమో కాని, విద్యను ఎవరూ దోచుకోలేరన్నారు. పేదరికంతో ఏ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో అనేక పథకాలతో విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పథకం కింద కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిమన్నారు. పేద వర్గాల్లోని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్‌కు బాట వేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విద్యార్థి లోకం అంతా సెల్యూట్ చేయాలన్నారు. పేదవాడికి ఇంగ్లీష్ విద్యను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని కొనియాడారు. వసతి దీవెన పథకంలో రాష్ట్రంలో దాదాపు రూ.912 కోట్లు ఖాతాల్లో జమ చేయగా, కనిగిరి నియోజకవర్గంలో ఆరు మండలాల్లోని విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ.6.12 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 39 కళాశాల్లో డిగ్రీ ఆపై చదువులు చదువుతున్న 6,276 మంది విద్యార్థులకు సంబంధించి, 5,648 మంది తల్లుల ఖాతాల్లో నగదు జమ కానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్, ఎంఎస్ఎం కళాశాలల అధినేత ఏలూరి సుబ్బారావు, శ్రీరాం సతీష్, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, కరస్పాండెంట్ ఏలూరి నరేష్‌చౌదరి, ముజీబ్, పి.అరుణోధర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, జానీ, కంటు గురవయ్య, మీరావలి, మన్సూర్, కౌన్సిలర్లు, వసతి గృహాల వార్డన్‌లు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

కొండపి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణకుమారి పేర్కొన్నారు. బుధవారం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో విద్యార్థులకు చెక్కు అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ.. కొండపి నియోజకవర్గంలో 6,692 మంది విద్యార్థులకు సంబంధించి 5,995 మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.6,49,82,500 నగదును జగనన్న వసతి దీవెన పథకం కింద జమ చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల ఉన్నత విద్యకు భరోసా దక్కిందన్నారు. ప్రభుత్వం నాడు-నేడుతో పాటు పలు పథకాల ద్వారా రాష్ట్రంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యు.దానయ్యతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న అశోక్‌బాబు

చంద్రబాబువి మోసపు వాగ్దానాలు

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి అశోక్‌బాబు ధ్వజం
- 75 వేల గడపలు పూర్తయిన సందర్భంగా భారీ కేక్ కటింగ్

సింగరాయకొండ: చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటలు నమ్మితే ప్రజలు అధోగతిపాలేనని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. పేదలను కోటీశ్వరులను చేస్తానని బాబు చెబుతుంటే రాష్ట్ర ప్రజలంతా నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరో మారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. బుధవారం బింగినపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో ఇప్పటిలా సంక్షేమ పథకాలు అందాయా అని ప్రశ్నించగా ప్రజలు లేదని బదులిచ్చారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలు సంతోషంగా జీవించాలంటే వైఎస్సార్ సీపీ ఆదరించాలని కోరారు. జన్మభూమి కమిటీల దాష్టీకాలు, వలంటీర్ల పనితీరును పోల్చి చెప్పి.. ఏ పాలన బాగుందో నిర్ణయించుకోవాలని ప్రజలకు సూచించారు. బింగినపల్లికి చెందిన నూకసాని బాలాజీని జగనన్న జెడ్పీ వైస్ చైర్మన్‌గా చేస్తే.. పచ్చ కండువా కప్పుకొని నమ్మకం ద్రోహం చేశారని దుయ్యబట్టారు. కాలనీవాసులు పలువురు తమ సమస్యలను తెలియజేయగా అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

75 వేల గడపలు పూర్తి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గంలో 75 వేల గడపలు పూర్తయిన సందర్భంగా బింగినపల్లి సెంటర్లో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను అశోక్‌బాబు తన సతీమణి లక్ష్మితో కలిసి కట్ చేశారు. తొలుత వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అశోక్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ కట్టా శోభారాణి, ఎంపీటీసీలు ఏపూరి శ్రీనివాసులు, గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, కొండూరి అంకయ్య, పాకల సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మండల జేసీఎస్ కన్వీనర్లు తన్నీరు సుబ్బారావు, రామచంద్రరావు, పాట్లూరి శ్రీనివాసులు, అల్లూరి యానాది, కాళహస్తి వెంకారెడ్డి, షేక్ సలీంబాషా, షేక్ పటేల్, గాదంశెట్టి గుప్తా, సోమిశెట్టి సురేష్, జి.శ్రీహరిరెడ్డి, నవీన్‌రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



75 వేల గడపలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న అశోక్‌బాబు

అక్రమాలకు పాల్పడితే చర్యలు

కనిగిరి రూరల్: జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు బుధవారం కనిగిరిలో పర్యటించారు. మండలంలోని లింగారెడ్డిపల్లి(చిన అలవలపాడు వద్ద) బీకేవీ రోడ్డు, ఎక్స్‌ప్రెస్ హైవే జంక్షన్ పాయింట్ ప్రదేశాన్ని పరిశీలించారు. హైవే రోడ్డు మార్గం రూట్ మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. అనంతరం స్థానిక ఎఫ్‌సీఐ గోడౌన్‌ను తనిఖీ చేశారు. పేదల బియ్యం రవాణాలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి, కొలతల ప్రకారం రేషన్ షాపులకు కేటాయించిన మేరకు బియ్యాన్ని ఎప్పటికప్పుడు రేషన్ షాపులకు తరలించాలన్నారు. బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడినా, అవకతవకలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చినా తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి నెల స్టాక్ వివరాలను, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లను, బియ్యం నిల్వలను పరిశీలించారు. గోడౌన్ డీటీకి పలు సూచనలు చేశారు. జేసీ వెంట ఆర్డీఓ టి.అజయ్‌కుమార్, సివిసప్లయ్ డీఎం గ్లోరియా, తహసీల్దార్ యు పుల్లారావు, అధికారులు పాల్గొన్నారు.



గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న జేసీ

సీఎస్‌పురం(పీసీపల్లి): పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. బీవీకే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎస్‌పురంలో సమీపంలో నిర్మించే జంక్షన్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పంపిణీకి సిద్ధమై టీడీపీ నాయకులు వలన కోర్టులో ఉన్న 147 సర్వే నంబర్ స్థలాన్ని పరిశీలించారు. త్వరలో కోర్టులో కేసులు పరిష్కారమై పేదలకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టిపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ అజయ్‌కుమార్, తహసీల్దార్ బాల కిషోర్, సర్వేయర్ రాజేష్ ఉన్నారు.

జగనన్న పాలన స్వర్ణయుగం

పామూరు: అర్హతే ప్రామాణికంగా జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం ద్వారా పేదల ఇళ్లలో చిరునవ్వులు నెలకొన్నాయని సచివాలయ మండల కన్వీనర్ ఖార్‌బాషా అన్నారు. మండలంలోని గోపాలపురంలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. పోలు బాలగురవారెడ్డి, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసలరెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహమ్మదాపురంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. మండల గృ హ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, దాసరిపల్లి సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి, మహమ్మదాపురం సర్పంచ్ పల్లెపోలు రత్నం, రైతు సంఘ మండల అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గ్రామ కన్వీనర్ గుంటక రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోపాలపురంలో బుక్‌లెట్ అందజేస్తున్న నేతలు

టీడీపీలో చేరిక అవాస్తవం

లింగసముద్రం: మండలంలోని ఆర్‌ఆర్‌పాలెంలో వైఎస్సార్ సీపీ నుంచి 24 కుటుంబాల వారు టీడీపీలో చేరినట్లు ప్రచారం చేయడం అవాస్తవమని వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ టీడీపీలో చేరినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని, తాము ఎప్పటికీ వైఎస్సార్ సీపీలోనే ఉంటామని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో కన్వీనర్ పి.తిరపతిరెడ్డి, జేసీఎస్ కో ఆర్డినేటర్ వరికూటి క్రిష్టారెడ్డి, ఆర్‌ఆర్‌పాలెం నాయకులు చింతగుంపల వీరబద్రయ్య, కిలారి సురేంద్ర, ఎడవల్లి దాసు మాచర్ల, రసూల్, రొడ్డా ఇసాక్, షేక్ పెద్దబ్బయ్య, కామినేని మాల్యాద్రి, కొండయ్య, సింగమనేని గోపాల్, నవీన్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా

పామూరు: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో పామూరు విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో అక్షర జూనియర్ కళాశాలకు చెందిన షేక్.ఆయేషా 986, మానం లక్ష్మీ చైతన్య 986, రామగిరి సిద్దాబి 986 మార్కులతో డివిజన్‌లో ప్రథమస్థానంలో నిలిచారు. బైపీసీ ఇంగ్లిష్ మీడియంలో పొన్నగంటి స్రవంతి 973 మార్కులో సత్తాచాటింది. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఇంగ్లిష్ మీడియం ఎంపీసీలో షేక్.సుహానహని 463/470, బైపీసీలో కొంగల వెంకట శ్రీహర్ష 419/470 మార్కులతో సత్తాచాటారు.

కందుకూరు: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం విద్యార్థి కోలా మధు 965 మార్కులు సాధించాడు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో కుడుముల అఖిల 431, బి.రాణి 428 అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో సూర్యనారాయణ 817 మార్కులు సాధించాడు.

కనిగిరి రూరల్: ఇంటర్ ఫలితాల్లో ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో గోదిన కల్యాణి 982, ఎస్‌కే నస్రీన్ 881 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ టి.వెంకటరెడ్డి తెలిపారు. బైపీసీలో జొన్నలగడ్డ చిన్న తల్లి 978, సీఈసీలో పెరుగు మాలిని 930 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్‌కే సమీరా 459, బైపీసీలో డి.నాగూర్‌బీ 420, వీరం భానురెడ్డి 424 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

అంతర్గత రోడ్లతో గ్రామాలకు మహర్దశ

పామూరు: అంతర్గత సీసీరోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ పట్టనుందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురంలో బుధవారం సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న 3 సీసీ రోడ్ల నిర్మాణపనులను ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు భూమిపూజచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో మట్టిరోడ్లస్థానంలో సీసీరోడ్ల నిర్మాణ పనులను చేపడతామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కో ఆప్షన్ షేక్ నాయబ్‌రసూల్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, మహిళాసంఘం నాయకురాలు గాజులపల్లి ధనలక్ష్మి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, చప్పిడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డుకు భూమిపూజచేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు

మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

పొన్నలూరు: గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దాసరి రాజారావు సూచించారు. మండలంలోని ముండ్లమూరివారిపాలెం సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి మహిళా పోలీస్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మహిళలపై దాడులు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త వ్యక్తుల సంచారం ఉంటే తక్షణమే పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో సచివాలయ పరిధిలోని పలు ప్రదేశాల్లో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు మహిళా పోలీస్ శ్రీలక్ష్మిని ఎస్సై అభినందించారు.



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్సై రాజారావు

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధి తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ ఆవులవారిపల్లిలో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాల నడుమ స్వామి కళ్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

పంచాయతీ కార్యదర్శికి మెమో

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం ఎస్ఎస్ కండ్రికలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి పీవీ శ్రీహరికి డీపీఓ నారాయణరెడ్డి బుధవారం మెమో జారీ చేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనప్పటికీ పంచాయతీ కార్యదర్శి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని వర్ధినేని శ్రీహరిరావు డీపీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో కార్యదర్శికి మెమో జారీ చేసిన డీపీఓ.. వారం రోజుల్లోగా ఆక్రమణలు తొలగించడంతోపాటు రాత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని స్పష్టం చేశారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీ

కందుకూరు అర్బన్: ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోటారెడ్డి నగర్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రియంవద బుధవారం పంపిణీ చేశారు. ఇతర అంటువ్యాధులతో పోల్చితే అధిక సంఖ్యలో మరణాలకు టీబీ కారణమవుతుందని, టీబీ బారిన పడన వారిలో ఎక్కువ మంది పేద మధ్య తరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. వైద్యాధికారులు బ్యూలా, టీబీ సూపర్‌వైజర్ కె. శ్రీమన్నారాయణ, హెల్త్ విజిటర్ జి. మంజుల, షేక్ ఆరిఫుల్లా, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న డాక్టరు ప్రియంవద

పచ్చిరొట్ట సాగు తప్పనిసరి

టంగుటూరు: పొగాకు రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి భూమి ఆరోగ్యం కాపాడుకోవాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రానికి బుధవారం ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1100 బేళ్లు తీసుకురాగా 1083 కొనుగోలయ్యాయి. గరిష్ఠ ధర రూ.200, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.197.09 పలికింది. వేలంలో మొత్తం 18 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

వెలిగండ్ల: ప్రతి కూలీకి పని కల్పించాలని డ్వామా ఏపీడీ భాస్కర్‌రావు, అంబుడ్స్‌మెన్ మీరావలి అన్నారు. మండలంలోని మొగళ్లూరు, గోకులం, వెలిగండ్ల, కంకణంపాడు, గన్నవరం, రామగోపాలపురం, రామలింగాపురం గ్రామాల్లో ఉపాధి పనులను ఏపీడీ భాస్కర్‌రావు, అంబుడ్‌మెన్ మీరావలిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలతల ప్రకారం కూలి పడేటట్టు చూడాలన్నారు. ఏపీఓ సుబ్బారావు, ఇన్‌చార్జి ఈసీ మనోహర్, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం తనిఖీ

హనుమంతునిపాడు: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయ ఆధార్ సెంటర్‌ను ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆధార్ క్యాంప్‌లో ఇప్పటి వరకు ఆధార్ సవరణలు, అడ్రాస్ మార్పు, నూతన కార్డులు ఎన్ని చేసింది అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులు పరిశీలించారు. అనంతరం సచివాలయంలోని విధి నిర్వహణ రికార్డులు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల రికార్డులు పరిశీలించారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శులు పాల్గొన్నారు.



తిమ్మారెడ్డిపల్లిలో ఆధార్ సెంటర్ తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ